పీతకు ప్రాణం.. రొయ్యకు ఊపిరి





అందుబాటులోకి సాంకేతిక పరిజ్ఞానం

రైతుల దరికే ఆక్వా పరీక్ష కేంద్రాలు

ప్రయోగాత్మకంగా పెట్టెల్లో పెంపకం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

ఆక్వా రంగంలో చేపలు తర్వాత స్థానం రొయ్యలు, పీతలదే. విదేశాలకు ఎగుమతులు చేసుకునే అవకాశం రొయ్యల తర్వాత పీతలకు మాత్రమే ఉంది. అంతర్జాతీయంగా మంచి ధర కూడా లభిస్తోంది. అంత వరకు బాగానే ఉన్నా చెరువులో పీతల పెంపకంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా స్వజాతి భక్షణ అంటే బలంగా ఉన్న పీత బలహీనంగా ఉన్న పీతను భక్షిస్తుంది. దీని వల్ల చెరువుల్లో వేసిన పీత పిల్లల్లో తక్కువ సంఖ్యలో పెరిగి పెద్దవి అవుతున్నాయి. దానివల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రాక రైతులు సాగుకు కాస్త వెనుకంజ వేస్తున్నారు. ఇది పీతల మనుగడకే ప్రశ్నార్థకంగా మారింది.

పీతకు పునర్జీవం పోసేందుకు మత్స్యశాఖ నూతన సాంకేతి పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. చెరువుల్లో ప్రత్యేక పెట్టెలు ఏర్పాటు చేసి వాటిలో పీతలను పెంచుతారు. దాని వల్ల ఒక పీత మరో పీతను భక్షించడం అనేది జరగదు. నిపుణుల ద్వారా సలహాలు, సూచనలు ఇస్తారు.

పెట్టెల్లో పీతలను పెట్టి పెంచే పద్ధతిపై ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు నరసాపురం మండలం తూర్పుతాళ్లులో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు మత్స్యశాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



నరసాపురం ప్రాంతంలో సాగులో ఉన్న పీతల చెరువు

ఎలా అంటే

రొయ్యలు మాదిరిగానే పీతపిల్లలను కూడా ఎంపిక చేసిన చెరువుల్లో సాగు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కొత్త పద్ధతిలో చెరువులో పీవీసీ పైపు గొట్టాలతో ప్రత్యేక నిర్మాణాలు చేపడతారు. ఆ గొట్టాలకు పెట్టెలను అమర్చుతారు. ఒక్కో పెట్టెలో ఒక పీతను వదులుతారు. నీటిలో తేలి ఉండటం వల్ల ఆ బాక్సుల్లో తిరుగుతూ చెరువులో వేసిన ఆహారాన్ని పీతలు తింటాయి. దీని వల్ల ఒక పీత మరో పీతను తినడం, పాములు వచ్చి పీత పిల్లలను ఆరగించడం వంటి సమస్యలు ఉండవు. అంతే కాదు నెలకు ఒక సారి పెట్టెలను తెరిచి పీత ఎదుగుదల ఎలా ఉందో పరీక్షించుకుని దానికి అనుగుణంగా సాగులో ముందుకు సాగవచ్చు. రెండు రోజులకు ఒకసారి మేత అందించడంతో పాటు కనీసం 15 రోజులకు ఒక సారి నీటి నాణ్యత పరీక్ష చేయిస్తుండాలని అధికారులు చెబుతున్నారు. ఒక్కో పెట్టె ధర రూ.300 నుంచి 500 వరకు ఉంటుంది. ఒక ఎకరాకు రెండు వేల పెట్టెలను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆరు నెలలు గడిచిన తర్వాత ఒక్కో పెట్టెను తెరిచి సులువుగా పట్టుకుని అమ్ముకోవచ్చు. పీతకి మంచి ధర ఉంటుంది కాబట్టి ఎన్ని పీతలు ఎగుమతి చేస్తే అంత లాభం. ఎగుమతి చేసే పీత కిలో ధర రూ.800 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. ఈ విధానం గత అయిదేళ్లుగా జపాన్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లో అమలు చేస్తున్నారు.



పెట్టెల్లో పీతలను వేస్తున్న రైతు




పెట్టెలో వేసిన పీత

ప్రయోగాత్మకంగా ప్రారంభం

మన జిల్లాలో నరసాపురం, మొగల్తూరు ప్రాంతాల్లో ప్రస్తుతం 500 ఎకరాల్లో సాధారణ పద్ధతిలో పీతల పెంపకం జరుగుతోంది. గతంలో భీమవరం మండలం లోసరి ప్రాంతంలో కూడా పీతల సాగు ఉండేది. సముద్ర తీరంలో మాత్రమే పీతల పెంపకం వల్ల అధిక లాభాలు గడించవచ్చని కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల రైతులు నిరూపిస్తున్నారు. ప్రస్తుతం పెట్టెల్లో పీతల పెంచడాన్ని మన జిల్లాలో నరసాపురం ప్రాంతంలో ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తున్నారు.

సీడ్ అత్యంత కీలకం

పీతల పెంపకంలో అత్యంత కీలకమైంది సీడ్ (పిల్ల పీతలు). పిల్ల పీతలను ఉత్పత్తి చేసేందుకు ఎలాంటి హేచరీ మన రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం తమిళనాడులోని చెన్నై, చిదంబరం సమీపంలోని సీర్‌కాళీ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ హేచరీలు పిల్లలను ఉత్పత్తి చేస్తున్నాయి. వాటితో పాటు మన రాష్ట్రంలో నెల్లూరు, కాకినాడ ప్రాంతాల్లోని సముద్ర తీరం నుంచి సేకరించిన సీడ్‌తోనే మన రైతులు సాగు చేస్తున్నారు. భవిష్యత్తులో జిల్లాలో పీతల హేచరీని ఏర్పాటు చేయాలనే దిశగా మత్స్యశాఖ అడుగులు వేస్తుంది.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న పీతలు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే

రొయ్యల సాగుకు పరీక్షలే కీలకం. ఏ మాత్రం తేడా జరిగినా రైతుల కొంప కొల్లేరు అవుతుంది. ఇన్నాళ్లూ ప్రైవేట్ ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయించి ఆ ప్రకారం సాగు చేయడం వల్ల నష్టపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఆక్వా రైతుల దగ్గరకే 'పరీక్షా కేంద్రాలను' ఏర్పాటు చేయాలని తలచింది. అందులో భాగంగా భీమవరంలో ప్రయోగాత్మకంగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఒక పెద్ద పరిమాణం ఉన్న బడ్డీ కొట్టు మాదిరిగా ఉండే దాన్ని స్థానిక జల వనరుల శాఖ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేశారు. నాలుగు రోజులుగా సేవలు అందించడం ప్రారంభించారు.



భీమవరం ప్రాంతంలో సాగులో ఉన్న చేపల చెరువు

పని తీరు ఇలా

పరీక్ష కేంద్రం ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు పని చేస్తోంది. ఇందులో మత్స్యశాఖ సిబ్బంది ఇద్దరు విధులు నిర్వహిస్తున్నారు. రైతులు తీసుకొచ్చే నమూనాలను తీసుకుని మత్స్యశాఖ ప్రధాన పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లి అక్కడ అన్ని రకాల పరీక్షలు క్షుణ్ణంగా చేస్తారు. పరీక్షా ఫలితాలు ఆధారంగా రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తారు. నీటికి సంబంధించిన ఆక్సిజన్, ఉదజని పరీక్షలు మాత్రం స్థానిక కేంద్రంలోనే చేస్తారు. ఆక్వా రైతులు తమ చెరువుల్లోని మట్టి, నీరు, రొయ్యలు, చేపల నమూనాలను తీసుకొచ్చి అందిస్తే ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు ధరలకు పరీక్షలు చేస్తున్నారు. ఎంత మేర ఆక్సిజన్, ఉదజని(పీహెచ్) ఉందో నిర్ధారించే పరీక్షలను రూ.100లకే చేస్తున్నారు.

పలు పరీక్షలకు ఈ విధంగా ధరలు నిర్ణయించారు

మట్టి పరీక్ష	- రూ.115
అమోనియా	- రూ.80
నైట్రేట్	- రూ.40
క్లోరిన్	- రూ.60
ఐరన్	- రూ.60
ఫాస్పేట్	- రూ.40



నీరు, మట్టి పరీక్షలను చేస్తున్న మత్స్యశాఖ సిబ్బంది

ఆక్వా నమూనాలను పరీక్షించి వాటి ఫలితాల ఆధారంగా సాగు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అలా చేయడం వల్ల నష్టాలు లేకుండా ఆ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది. త్వరలో నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, గణపవరం, పెదఅమిరం వంటి చోట్ల కూడా ఆక్వా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మత్స్యశాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

మరిన్ని ఏర్పాటు

జిల్లాలో ప్రస్తుతం 2 లక్షల ఎకరాల్లో చేపలు, 80 వేల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. వాటి ద్వారా ఏటా రూ.25 వేల కోట్లు ఆదాయం లభిస్తోంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు, ఆకివీడు ప్రాంతాల్లో కోట్ల వ్యయంతో పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల అన్నిరకాల పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి రైతు తప్పనిసరిగా

మంచి డిమాండ్ ఉంది

పీతలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. అంతర్జాతీయంగానే కాకుండా దేశవాళీ మార్కెట్లో కూడా పీత ఎంతో ఖరీదైంది. దీన్ని సాంకేతిక పద్ధతుల్లో పెంచితే మంచి లాభాలు గడించవచ్చు. రాష్ట్రంలో సముద్రతీరం పీతల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. రాయితీలు ఇచ్చే ప్రోత్సహిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు పంపించాం. అమల్లోకి వస్తే రొయ్యల మాదిరిగా పీతలు డాలర్ల పంట పండిస్తుంది.



- ఫణిప్రకాష్, డిప్యూటీ డైరెక్టర్, మత్స్యశాఖ, భీమవరం

కలెక్టర్ కృషితో ముందడుగు

ఆక్వా పరీక్షా, పరిశోధన కేంద్రాల ఏర్పాటు విషయంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. పరీక్షల వల్ల నీరు, మట్టి స్వభావం తెలిసి వాటికి అనుగుణంగా సాగు చేయవచ్చు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో వచ్చిన ఫలితాల ప్రకారం చేపలు, రొయ్యలను వ్యాధుల నుంచి కాపాడవచ్చు. వాతావరణం మార్పుల వల్ల నీటిలో ఆక్సిజన్ శాతం ఒక్కసారిగా తగ్గిపోతుంది. అధిక ఎండ ఉన్నపుడు కూడా అదే పరిస్థితి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో పరీక్షలు కీలకం అవుతాయి.



- డాక్టర్ అంజలి, సంయుక్త సంచాలకురాలు, మత్స్యశాఖ, ఏలూరు

దెందులూరు

రాట్నాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు నేడు

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలోని హుండీని ఈ నెల 28న లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటలు నుంచి హుండీ లెక్కింపు మొదలవుతుందన్నారు.



చాటపర్రు పంచాయతీ కార్యాలయం కూడలిలో పూజలు



చాటపర్రు గీతాకాలనీలో..



కాపులపేటలో...



శెట్టిబలిజపేటలో...

ఆనందోత్సాహాలతో గణపతి నిమజ్జనం

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా గణపతికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ప్రసాద వితరణ చేశారు. సినీ ప్రదర్శనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చాటపర్రు పంచాయతీ కార్యాలయం కూడలిలో నిర్వహిస్తున్న స్వామికి షోడచోపచార పూజలు నిర్వహించారు. ప్రసాద వితరణ చేశారు. మాయాబజార్ సినీ ప్రదర్శన నిర్వహించారు. సోమవారం గరికి పూజ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కాపులపేట, శెట్టిబలిజపేట, గీతాకాలనీలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో గణనాధునికి పలు రకాల పుష్పాలతో పూజలు చేశారు. మాదేపల్లిలోని కందమూల గణపతి ఆలయంలో స్వామికి పలు రకాల పిండి వంటలు నివేదనలు చేశారు. పైడిచింతపాడులోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద వితరణ చేశారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక, శ్రీపర్రు, కలకుర్రు, కోటేశ్వరదుర్గాపురం తదితర గ్రామాల్లో వివిధ రకాల పుష్పాలతో పూజలు చేశారు

మాదేపల్లి (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: మాదేపల్లిలోని రాయల్స్ యూత్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరస్వామిని మేళతాళాలతో వైభవంగా ఊరేగించారు. యువకులు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు. గణపతి బొప్పా మోరియా అంటూ గణనాధుని కీర్తించారు. ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టరు మీద తీసుకెళ్లి కైకలూరురోడ్డులోని పెదెడ్ల గాడి వద్ద కొల్లేరులో నిమజ్జనం చేశారు.

లక్ష్మీపురం, పెదవేగి, వేగివాడ, దొండపాడు, కవ్వగుంట (పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుని గ్రామోత్సవాలు, నిమజ్జనాలు నిర్వహించారు. లక్ష్మీపురంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనం చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, రైతు నాయకులు ఆలపాటి దత్తు, పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలవరం కుడికాలువలో నిమజ్జనం చేశారు. పెదవేగిలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఊరేగించారు. వేడివాడలో స్వామివారికి పూజలు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన దేవతామూర్తుల రూపాలలో ఏర్పాటు చేసిన విద్యుత్‌దీపాలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.



గోపన్నపాలెంలో గ్రామోత్సవం



దెందులూరు చెక్‌పోస్టు వద్ద ఏలూరు కాలువలో నిమజ్జనం

వేగవరం, గోపన్నపాలెం, కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి గ్రామోత్సవం, నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేగవరంలో మార్కెట్ ప్రాంతంలోని విగ్రహాన్ని తీన్‌మార్ డప్పులు, యువకుల నృత్యాలతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం నిమజ్జనం చేశారు. గోపన్నపాలెంలో కనకదుర్గమ్మ ఆలయం పక్కన ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఊరేగించారు. గ్రామంలోని రహదారులు అన్నింటా తిప్పారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కొవ్వలిలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం దెందులూరు చెక్‌పోస్టు వద్ద గోదావరి-ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు.

అప్పనవీడు, జగన్నాధపురం, శింగవరం, (పెదపాడు), న్యూస్‌టుడే: గత మూడు రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథులను ఆదివారం వైభవంగా నిమజ్జనానికి తరలించారు. అప్పనవీడులో చిన్నారులు వినాయకుడికి మూడు రోజులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులంతా స్వామి వారిని డప్పు వాయిద్యాల మధ్య స్వామిని నిమజ్జనానికి తరలించి నిమజ్జనం చేశారు. ఏపూరులోని భారతీ విద్యాభవన్ పాఠశాలలోని గణనాథుడు, పెదపాడు, కొత్తూరు, వట్లూరు, కలపర్రు గ్రామాల్లోని వినాయకులను గ్రామోత్సవం నిర్వహించి ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.







దేవతామూర్తుల రూపాలతో విద్యుత్ దీపాలంకరణలు



వేగివాడలో..



మాదేపల్లిలో యువకుల సంబరం

మరుగున పడుతున్న వీధిదీపాల నిర్వహణ

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: పల్లెల్లో నూతనంగా ఎల్‌ఈడీ దీపాలు బిగించాలనే ఆలోచనతో సాధారణ వీధిదీపాల నిర్వహణ మరుగునపడింది. దీంతో సాధారణ దీపాలు వెలగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ విద్యుత్తు దీపాల స్థానే ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేసేందుకు గ్రామంలో ఎక్కడెక్కడ ఎన్ని వీధిదీపాలు ఉన్నాయి. వాటిలో సాధారణ దీపాలు, ఎల్‌ఈడీ దీపాలు ఎన్ని ఉన్నాయో ప్రత్యేక యాప్ ద్వారా గుర్తించారు. సాధారణ దీపాల స్థానే కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు గ్రామాల వారీగా సమాచారం సేకరించారు. ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేసేందుకు ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించనుంది. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ గ్రామ పంచాయతీలకు భారంగా మారింది. అందువల్ల ఎల్‌ఈడీ బల్బులు బిగించి విద్యుత్తు ఆదా చేయటంతో పాటు గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఎల్‌ఈడీ ప్రాజెక్టు ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు సాధారణ వీధి దీపాలు నిర్వహణను గ్రామపంచాయతీలు సరిగా పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో వీధిదీపాలు వెలగక పోవటంతో చీకట్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏలూరు మండలంలోని శ్రీపర్రు, వెంకటాపురం, తంగెళ్లమూడి, చాటపర్రు, మాదేపల్లి, మల్కాపురం తదితర గ్రామాల్లో ఈ సమస్య నెలకొంది. కనీసం పండుగల సమయంలోనైనా చీకటిలో మగ్గుతున్న ప్రాంతాల్లో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించి వీధిదీపాలు వెలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

రాట్నాలమ్మకు రూ.82 వేలు ఆదాయం

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయానికి ఆదివారం రూ 82,024 ఆదాయం వచ్చింది. పలు ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఫొటోలు, లడ్డూలు, తదితర అమ్మకాల ద్వారా అమ్మవారికి ఈ మొత్తం ఆదాయం సమకూరింది. కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ భక్తులకు ఏర్పాట్లను పరిశీలించారు.



అమ్మవారికి హారతి పడుతున్న అర్చకులు

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయం పునర్నిర్మాణానికి పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందించారు. ఆర్టీసీ ఆర్‌ఎం ధనుంజయరావు కుటుంబ సభ్యులతో ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం పునర్నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం అందించారు. ఏలూరుకు చెందిన బీవీ కృష్ణారావు రూ. 5,116, లింగమళ్ల సుబ్బారావు కుమార్తె లావణ్య 11,001, దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పాలడుగు సత్యనారాయణ రూ. 5,116 విరాళంగా అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్‌కు దాతలు ఈ మొత్తాలను అందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణప్ప

కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

కొత్తూరు (పెదపాడు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది ఉన్న కురుమల సంక్షేమానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కురుమ సంక్షేమ సంఘం సమావేశం పెదపాడు మండలం కొత్తూరులో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాత కురుమల సంక్షేమం కోసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే ఆందోళన నిర్వహించేందుకు వెనుకాడమని స్పష్టం చేశారు. యాదవ్‌లు, కురుమలు ఒకటేనన్న భావన ప్రభుత్వంలో ఉందని, కానీ కురుమలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు కురుమ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు, కొత్తూరు సర్పంచి ముదుగురు సూర్యనారాయణ, పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు దాత రూ. లక్ష విరాళం అందజేశారు. తాడేపల్లిగూడేనికి చెందిన మేడూరి వెంకటసీతారామ శ్రీగోపిచందన్ పై మొత్తం సొమ్మును ఆలయ సూపరింటెండెంట్ జగ్గారావుకు ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన దాతను అభినందించి ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేశారు. అనంతరం స్వామి వారి ప్రసాదాలను, నిత్యాన్నదాన పత్రాన్ని ఇచ్చారు.

మార్కెట్ సమీక్ష

మార్కెట్‌కూడలి (తాడేపల్లిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ కూరగాయలు, ఎండు చేపలు, అపరాలు, పచ్చిచేపల మార్కెట్‌కు ప్రసిద్ధి. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు, చిరువ్యాపారులు ప్రతీ ఆదివారం ఇక్కడకొచ్చి ఆయా సరకులను కొనుగోలుచేసి తీసుకెళ్తుంటారు. ఈ వారం వాటి ధరలు కిలో (రూపాయల్లో) ఇలా ఉన్నాయి.



కూరగాయలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

కూరగాయల ధర	
పచ్చిమిర్చి	30/40
బీన్స్	80
కంద	50
క్యాప్సికం	80
బీర	25/30
పెండ్లం	50
క్యారెట్	60
గోరుచిక్కుడు	50
మామూలు చిక్కుడు	80
తెల్లవంకాయలు	30/40
చామదుంప	40
కాకర	30
ఆకాకర	70
అల్లం	60
బీట్‌రూట్	40
టమాటా	60
క్యాబేజీ	30
బెండ	30/20
బంగాళదుంపలు	20
దొండ	30
దోస	25
ఆనబకాయ	10/15
ఉల్లి	25/30
పొట్లకాయ	10/15
కొత్తిమీర కట్ట	10
పుదీనా కట్ట	5
గోంగూర 3 కట్టలు	10
తోటకూర 3 కట్టలు	10
పాలకూర 3 కట్టలు	10
బచ్చలకూర 3కట్టలు	10
మెంతికూర 3 కట్టలు	10
చుక్కకూర 3 కట్టలు	10

అపరాల ధర	
కందిపప్పు	80
వెల్లుల్లి	70
వేరుశెనగగుళ్లు	100
చింతపండు	100
ధనియాలు	120
మెంతులు	120
పంచదార	43
పసుపుకొమ్ములు	100
పెసరపప్పు	100
పొద్దుతిరుగుడు నూనె	80
వేరుశెనగ నూనె	90
మినపప్పు	70
జీలకర్ర	180
ఆవాలు పెద్దవి	70
ఆవాలు చిన్నవి	110
పామాయిల్	65
బెల్లం	50/55

ఎండుచేపల ధర	
పండుగప్ప	800
ఎర్రరొయ్యలు	1000
గొరసలు	200
మట్టగుడసలు	250
సావిడాలు	150
కొర్రమేను	600
ఖానాగంతులు	150
బొమ్మిడాలు	150
తెల్లరొయ్యలు	350
మెత్తలు	400

పచ్చిచేపల ధర	
చేపలు	120
రొయ్యలు	200
పీతలు	200
చుక్కపీతలు	150
కొర్రమేను	400
కట్టిపరిగలు	120
పిత్తపరిగలు	50
బొమ్మిడాలు	450
నత్తలు	300

CLASSIFIEDS

AGRIBUSINESS

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ప॥గో॥జిల్లా ఉంగుటూరు మం॥లంలో కైకరం గ్రామంలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న 2009 HT మోడల్ Tata Ace లీజుకు కాని అమ్మకానికి కాని కలదు. Cont: 95818 29708.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

పార్ట్ / ఫుల్ టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్ చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు). Cont: 7799406283, 8142203674.

EDUCATION

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

MARRIAGE SERVICES

శుభం మేట్రిమోని: అన్ని కులాల వారికి, వయస్సుల వారికి తమ స్థాయికి తగ్గట్లుగా వివాహ సంబంధములు కుదుర్చబడును. భీమవరం. రి॥కొ॥సం॥ 79812 38538.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ అనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో. మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

HOUSE FOR SALE

భీమవరం బేతనిపేటలో అన్ని సౌకర్యాలతో 180 1/2 చ॥గ॥లో ఉత్తరము & దక్షిణపు ద్వారాలు గల రెండు అంతస్థుల బిల్డింగ్ (రెండు కార్లు పార్కింగ్) అమ్మబడును. ✆ 94410 69933, 94415 54249

LAND FOR SALE

ఏలూరుకు 5K.M. దూరంలో జంగారెడ్డిగూడెం రోడ్-రోడ్‌కు ఆనుకొని గాలాయిగూడెం దగ్గరలో 50 సెంట్లు భూమి, 40 కొబ్బరి మొక్కలు గలది అమ్మకము. ✆ 94906 49097.

PLOT FOR SALE

నరసాపురం టౌన్, రుస్తుంబాదాలో చర్చి ఎదురుగా వీధిలో చ॥గ॥ 1310, చ॥గ॥ 200 స్థలంలు బ్యాంక్ వేలం ద్వారా తక్కువ ధరకు అమ్మబడును. సం॥ 70130 74801.

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్‌కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. 81436 33335, Rjy.

REPAIRS

LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.

JOBS

Wanted Computer or Tab Operators Qul: any Degree or Inter Pass or Fail. Field Work Cont: 96666 78145.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పని చేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్ కావలెను. జీతం:16,000, OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

రాజమండ్రిలో గల కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్‌కు ప॥గో॥ జిల్లాలో పనిచేయుటకు PRO's కావలెను. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, దేవరపల్లి వారికి ప్రాధాన్యత. Qul: డిగ్రీ. ఇంటర్వ్యూ: 28-8-17. 10 a.m. to 5 p.m. Dr. చిన సుబ్బారావు హాస్పిటల్, కొయ్యలగూడెం. సెల్: 93944 66488.

B.Sc నర్సింగ్, GNM, ICUలో అనుభవం కల్గిన నర్సులు & లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సాయి స్ఫూర్తి మల్టీస్పెషాలిటీ హాస్పటల్ J.R.G. ✆ 95159 12789, 98493 33134.

Wanted: 9/8/7/6, తరగతులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రాష్ట్ర సిలబస్‌కు అనుగుణంగా కోర్సు మెటీరియల్, రాయుటకు (E.M/ T.M) ✆ 040 -23710657/ 8142399997

మెహదీపట్నంలో ఇంటి వద్దనే ఉండి వంట పని, ఇంటి పని చేయుటకు 35 సం॥లోపు ఉన్న బాదరబందీలేని స్త్రీ కావలెను. ఉచిత వసతి, మంచి జీతం ✆ 9010035444/ 9347744723.

శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు వార్కి 6వ తరగతి పాసై 26 సం॥లోపు వయస్సు వర్కర్లు కావలెను. జీతం రోజుకి రూ. 300, పర్మినెంటు 3 సం॥లకు జీతం నెలకి రూ. 13,000.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

ఏలూరు 1 టౌన్‌లో గల ఐడియా షోరూంలో పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్ (10), ఫ్రంట్ డెస్క్ ఎగ్జిక్యూటివ్స్ (10), (F.D.E.) ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (10). అ: ఏదైనా డిగ్రీ లేక అనుభవం ఉన్న వారు. ✆ 98480 07516.

సూర్య హాస్పిటల్ కొవ్వాక (ఏలూరు నుండి 7 కి.మీ.) నందు పనిచేయుటకు ANM, GNM, B.Sc నర్సులు (F), DMLT, MLT, ల్యాబ్‌టెక్నీషియన్ మరియు X-Ray టెక్నీషియన్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 94905 20771.

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ, చదువులేనివారికి హెల్పర్స్. సంప్ర: Rjy, ✆ 79935 62898 & 96182 18582.

మామిడితోటలపై అవగాహన ఉన్నవారికి అవకాశం మామిడి కొబ్బరి తోటల పెంపకంలో అనుభవం ఉండి కనీసం 8వ తరగతి చదివి వ్యవసాయమంటే ఆసక్తి గలవారు అశ్వారావుపేట సమీపంలో ఉన్న జమ్మిగూడెం గ్రామపరిధిలో ఉన్నతోటలో నివాసముండి మా తోట పనులు చేసేవారు కావలెను. ఆసక్తి గలవారు వివరములతో సంప్రదించండి హరి: 98660 27351.

RELANCE, BIGBAZARలోకి (సిట్టింగ్, నో టార్గెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q: SSC - డిగ్రీ, వ: 19-28. ✆ 99664 03491.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥

ఎవరు అర్హులు?

నేడు ఆర్‌అండ్‌ఆర్ జాబితా వెల్లడి
అనర్హుల ఏరివేత.. తుదిజాబితా ప్రకటన

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాసంలో కీలకఘట్టం ఆరంభం కాబోతోంది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల్లోని నిర్వాసితుల జాబితాను సోమవారం ప్రకటించబోతున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే జాబితాలు తహశీల్దార్ కార్యాలయాలకు చేరాయి. వీటిని మండల రెవెన్యూ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం ఉదయం ఉంచుతారు. ఈ జాబితాలో పేరు ఉన్న వారంతా పునరావాస ప్యాకేజీకి అర్హులు. వీరు ఉపాధి కోల్పోతున్నందుకు ఎస్సీ, ఎస్టీలకు రూ. 6.86 లక్షలు, ఇతర కులాల వారికి రూ. 6.36 లక్షలు ముందుగా పరిహారంగా అందిస్తారు.

39 గ్రామాలు.. 29 వేల కుటుంబాలు

కుక్కునూరు డివిజన్‌లోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని 39 గ్రామాల్లో సామాజిక ఆర్థిక సర్వే జరపటం ద్వారా 39 గ్రామాల్లో 29,535 కుటుంబాలు నిర్వాసితులుగా మారుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి జూన్ నెలలో అవార్డు విచారణ జరిపి నిర్వాసితుల ధ్రువీకరణలను సేకరించారు. అందులో అక్రమార్కులు ఎక్కువగా చోటు దక్కించుకున్నారనే ఆరోపణలు రావడంతో వడపోత కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో ఉండే రేషన్ డీలర్లు, వీఆర్వో, వీఆర్ఏలతో గ్రామాలకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు తొలగించారు.

యుద్ధ ప్రాతిపదికన పునరావాసం

భూసేకరణ పూర్తయిన దరిమిలా ఇక పునరావాసంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. 2018 నాటికి గ్రావిటీ ద్వారా నీరు విడుదల చేసే లక్ష్యంతో ప్రాజెక్టు పనులను చేపడుతున్న ప్రభుత్వం అప్పటి వరకూ ముంపునకు గురయ్యే గ్రామాలకు పునరావాసం చూపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఇప్పుడు నిర్వాసితుల జాబితాను ప్రకటిస్తోంది. వీరికి ఉపాధి అవకాశాలు కోల్పోతున్నందుకు గానూ రూ. 6.36 లక్షలు ఒక్కో కుటుంబానికి అందించటంతో పాటు, వీరందరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే ప్రక్రియను కూడా ఆరంభించబోతున్నారు.




ఆర్‌అండ్‌ఆర్ గ్రామసభ జరుగుతున్న దృశ్యం (దాచినచిత్రం)

ఇందుకు గానూ మొదటి విడతగా 5 చోట్ల నిర్వాసిత కాలనీలు నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం రూ. 125 కోట్లు ఇప్పటికే విడుదల చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.84 లక్షలు కేటాయించనున్నారు. అంతకంటే పెద్దగా ఇళ్లు కావాలనుకునే నిర్వాసితులు రూ. 2.84 లక్షలు పోనూ మిగిలిన నిర్మాణ వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి నిర్వాసితుల నుంచి అభిప్రాయాలను తీసుకోనున్నారు.

ఉత్కంఠ

జాబితా విడుదల ప్రకటన అనగానే ఉత్కంఠ మొదలైంది. పరిహారం కోసం రూ. లక్షలు ఖర్చు చేసి ధ్రువీకరణలు పొందిన అనర్హులు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో అనే ఉత్కంఠకు గురవుతున్నారు. అయితే 80 శాతం వరకూ అనర్హుల పేర్లు తొలగించినట్లు ప్రాథమిక సమాచారం. రేషన్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు బోగస్‌వి పొంది జాబితాలో చేరారు. ఇందుకోసం రూ. లక్షల్లో ఖర్చుపెట్టారు. ఇప్పుడు జాబితాలో పేర్లు లేకపోతే వ్యయ ప్రయాసలన్నీ బూడిదలో పోసిన పన్నీరు చందం కానున్నాయి.



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.105
మోసు	– రూ.65
ఫంగస్	– రూ.62
కొర్రమేను	– రూ.350
పండుగొప్ప	– రూ.370
పీతలు	– రూ.550

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.700
30 కౌంటు	– రూ.430
40 కౌంటు	– రూ.370
50 కౌంటు	– రూ.330
60 కౌంటు	– రూ.310
70 కౌంటు	– రూ.270
80 కౌంటు	– రూ.250
90 కౌంటు	– రూ.230
100 కౌంటు	– రూ.210

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -84, రిటైల్ ధర -99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,300
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తి

గొలుసు దొంగతనాల కేసుల్లో నలుగురి అరెస్టు

12 కాసుల బంగారు వస్తువుల స్వాధీనం

పెంటపాడు, న్యూస్‌టుడే: ఉభయగోదావరి జిల్లాల్లో గొలుసు దొంగతనాల(చెయిన్ స్నాచింగ్) కేసుల్లో నిందితులైన నలుగురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేశామని తాడేపల్లిగూడెం గ్రామీణ ఇన్‌ఛార్జి సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తి వెల్లడించారు. వారి నుంచి 12 కాసుల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక పోలీసు స్టేషన్లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మూర్తి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన తమరన అశోక్ కుమార్, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు ప్రాంతానికి చెందిన నెల్లూరి నాగకిశోర్, పొనమండి విజయ్‌బాబు, నమ్మి కేశవ ప్రసాద్ ఉభయగోదావరి జిల్లాల్లో కొన్నేళ్లుగా గొలుసు దొంగతనాలు చేస్తున్నారు. ఈనెల 12న భీమడోలుకు చెందిన ప్రత్తిపాడు వెంకటేశ్వరరావు, అతని భార్య లక్ష్మి పడమరవిప్పర్రు నుంచి తాడేపల్లిగూడెం వెళ్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన నలుగురు నిందితులు లక్ష్మి మెడలోంచి రెండున్నర కాసుల బంగారపు నల్లపూసల తాడును బలవంతంగా లాక్కెళ్లిపోయారు. ఈనెల మొదటివారంలో నరసాపురంలో రెండు ద్విచక్రవాహనాలపై ఐదుగురు వ్యక్తులు వెళ్లి ఓ వ్యక్తి మెడలోంచి బంగారపు గొలుసును బలవంతంగా తెంపుకెళ్లారు. గత ఏప్రిల్ 27న రాత్రి తాడేపల్లిగూడెం సుబ్బారావుపేటలో నడిచి వెళ్తున్న పసల విజయలక్ష్మి మెడలోంచి నాలుగు కాసుల బంగారపు సూత్రాల తాడును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ నేపథ్యంలో సీఐ మూర్తి ఆధ్వర్యంలో పెంటపాడు, గూడెం గ్రామీణ ఎస్సైలు వి.సుబ్రహ్మణ్యం, కె.శ్రీనివాస్ నిందితులకు సంబంధించిన వివరాలు సేకరించి నిఘా ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా రెండు ద్విచక్రవాహనాలపై వెళ్తున్న అశోక్ కుమార్, నాగకిశోర్, విజయ్‌బాబు, కేశవ ప్రసాద్‌లను అదుపులో తీసుకుని విచారించారు. ఉభయగోదావరి జిల్లాల్లో వారిపై గొలుసు దొంగతనాలకు సంబంధించి 12 కేసులు ఉన్నట్లు వెల్లడైందన్నారు. గతంలో ఆ నలుగురు నిందితులు జిల్లాలో చింతలపూడి, కామవరపుకోట, లక్కవరం, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో, తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడలో గొలుసు దొంగతనాలు చేసి అరెస్టయినట్లు విచారణలో బహిర్గతమైందని తెలిపారు. కాకినాడలో కేసులో అరెస్టయిన అశోక్‌కుమార్, కామవరపుకోట వద్ద అరెస్టయిన నాగకిశోర్‌లను రాజమహేంద్రవరం జైలుకు పంపించగా అక్కడ వారు స్నేహితులయ్యారని, అనంతరం నలుగురూ కలిసి జిల్లాలో దొంగతనాలు చేస్తున్నారని వివరించారు. ఈ మేరకు నిందితుల నుంచి నల్లపూసల తాడు, మంగళసూత్రంతో కూడిన బంగారపు గొలుసు, నాలుగు కాసుల బంగారపు గొలుసుతోపాటు రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పెంటపాడు, గూడెం గ్రామీణ ఎస్సై, పెంటపాడు స్టేషన్ రైటర్ జానకీరావులను సీఐ మూర్తి అభినందించారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందేలా కృషి

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని దక్షిణమధ్య రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ నరసింగరావు తెలిపారు. ఆదివారం ఆయన ఏలూరు రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. రైల్వేస్టేషన్‌లో విక్రయిస్తున్న తాగునీటికి పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు రక్షిత మంచినీరు అందించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. రైల్వేస్టేషన్ మేనేజర్ ఐ. కామేశ్వరరావు, రైల్వే ఈడీఈఎన్ అభిరామ్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ డి. ఉమాశంకర్, హెల్త్‌ఇన్‌స్పెక్టర్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్‌లో నీటిపరీక్షలు చేయిస్తున్న నరసింగరావు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిండు గర్భిణి మృతి

ఆసుపత్రి ముందు ఆందోళన

ధర్మాజీగూడెం, మఠంగూడెం(లింగపాలెం),న్యూస్‌టుడే : వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతిచెందిన సంఘటన లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో చోటుచేసుకుంది. మఠంగూడెం పంచాయతీ సుందరరాజుపేట గ్రామానికి చెందిన దేవరపల్లి తంబి భార్య విజ్ఞేశ్వరికి నొప్పులు రావడంతో ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం చేర్చారు. శనివారం సాయంత్రం నుంచి నొప్పులు రావడంతో ఆదివారం ఉదయం వైద్యులు మోజెస్ వినయ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది చికిత్స ప్రారంభించారు. ఉదయం 10.30 గంటల సమయంలో చికిత్స చేస్తుండగానే తల్లి, బిడ్డ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వలనే తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయారని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. దీంతో స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింప చేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యురాలు పీతల సుజాత చరవాణిలో కలెక్టర్, ఎస్పీలతో చర్చించి బాధితులకు న్యాయం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులను శిక్షించాలని కోరారు.

వైద్యాధికారి సస్పెన్షన్...

జిల్లా వైద్యశాఖాధికారులు గర్భిణి మృతి విషయం తెలియగానే ఘటనా స్థలానికి ఎ.డి.ఎం.హెచ్.వో సురేష్‌బాబు నేతృత్వంలో విచారణ బృందాన్ని పంపారు. కలెక్టర్ భాస్కర్‌తో చర్చించిన వైద్యాధికారులు చికిత్స చేసిన వైద్యుడు డా.మోజెస్ వినయ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.



ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, అంతర చిత్రంలో మృతురాలు విజ్ఞేశ్వరి

శాసన సభ్యురాలు పీతల సుజాత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.



TENTH

Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}x^2+5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x)=x^2+2x+1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x+5,\ \sqrt{3}y-2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) x^2+2x+3 ii) $\sqrt{2}x+5$

iii) $\frac{3}{5}x^3+\frac{2}{7}x^2+\frac{1}{3}x+4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2-2x+3,\ 5y^2-\sqrt{2}y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3+1,\ 5p^3+\frac{1}{3}p+\sqrt{2}p+8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x)=a_0x^n+a_1x^{n-1}+a_2x^{n-2}+.......+a_{n-1}x+a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0\neq0$.

In general we write ....

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a\neq0$.

★ Quadratic polynomial as ax^2+bx+c where a, b and c are real number and $a\neq0$.

★ Cubic polynomial as ax^3+bx^2+cx+d where a, b, c, d are real numbers and $a\neq0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a\neq0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x)=ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ the condition $a\neq0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x)=bx^4+cx^3+dx^2+ex+f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the



Writer:
V. Padma Priya
Senior Teacher

polynomial of degree 5 i.e, $p(x)=ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ it is necessary to write $a\neq0$.

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x)=x^2-8x+12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x)=x^2-8x+12$

$p(2)=2^2-8\times2+12$

$=4-16+12=0$

$p\left(\frac{1}{2}\right)=\left(\frac{1}{2}\right)^2-8\left(\frac{1}{2}\right)+12$

$=\frac{1}{4}-4+12=\frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x)=x^2-8x+12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x=\frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form ax^2+b has no real zeros.

Ex: $2x^2+5$ has no real zeros

As $x=\pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a+b)^2$ or $(a-b)^2$ has one zero.

Ex: x^2-4x+4 It can be written as $(x-2)^2$, has one zero, x = 2.

Ex: x^2+6x+9

It can be written as $(x+3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, ax^2+bx+c has no real zeros if $4ac>b^2$

For ex: $2x^2+3x+5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac=4\times2\times5=40>9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$=\frac{1}{2}\times l\times b\times h$ and hypotenuse

$=\sqrt{b^2+h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r=132$

$\Rightarrow 2\times\frac{22}{7}\times r=132$

$\Rightarrow r=\frac{132\times7}{2\times22}=21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3\times21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3\times21}{5}\times8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4}\times2960=740$

∴ First number $\times\frac{5}{9}=\frac{740\times25}{100}$

$\Rightarrow$ First number = $\frac{740}{4}\times\frac{9}{5}=333$

∴ 30% of 333 = $\frac{333\times30}{100}=99.9$

8-3; Side of a square = $\frac{\text{Perimeter}}{4}=\frac{56}{4}=14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle = $\frac{\text{Area}}{\text{Breadth}}=\frac{96}{8}=12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$=\sqrt{6^2+8^2}=\sqrt{36+64}=\sqrt{100}=10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
   ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
   సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
   ఎ) చైనా బి) అమెరికా
   సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
   సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
   ఎ) లిబియా బి) సిరియా
   సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
   ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
   సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
   ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
   సి) పోర్బ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
   ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
   సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
   ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
   సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
   ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతి వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
   ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
   సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
   ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. ఐదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
   ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
   సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
   సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
   ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
   ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
   సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
   ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
   సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
   ఎ) 192.9 బిలియన్ డాలర్లు
   బి) 292.9 బిలియన్ డాలర్లు
   సి) 392.9 బిలియన్ డాలర్లు
   డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
   1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
   2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యిలతో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
   3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
   4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
   ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
   సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రతిటీకి అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
   1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
   2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
   3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
   4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
   1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
   2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
   3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
   4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
   ఎ) 1, 2 బి) 1, 2, 3
   సి) 1, 3, 4 డి) పైవన్నీ

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- ★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	